


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 36 | బుధవారం 13, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


# పవన్ కళ్యాణ్ ప్రేమకు పరీక్ష

## - సంక్షోభ సమయంలో సువర్ణావకాశం - అటవీశాఖను ప్రక్షాళన చేస్తే సరి



ఏపీ బ్యూరో (ప్రజాసీమ): ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన పనితీరు గ్రేడింగ్‌లో అటవీశాఖ చివరి స్థానంలో నిలవడం... మరోవైపు "ప్లానెట్ కిల్లర్స్: ది ఫారెస్ట్ డెస్ట్రాయర్" డాక్యుమెంటరీలో శేషాచలం ఎర్రచందనం స్మగ్లింగ్ తీవ్రతపై చర్చ మళ్లీ మొదలవడం... ఈ రెండు పరిణామాలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అటవీ వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రకృతి, అడవులు, పర్యావరణంపై తనకున్న ప్రేమను ఎన్నోసార్లు బహిరంగంగా ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతిలోనే అటవీశాఖ ఉండటం వల్ల ఈ చర్చ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. కొందరు పరిశీలకులు ఈ పరిస్థితిని పర్యావరణంపై ఆయనకున్న ప్రేమకు పరీక్షగా పేర్కొంటున్నారు. అటవీశాఖను సమూలంగా ప్రక్షాళన చేయడానికి ఆయనకు సువర్ణ అవకాశం వచ్చిందంటున్నారు. అవినీతిపరులు, అక్రమార్కులతో వేళ్లూనుకున్న ఆ వ్యవస్థను చక్కదిద్దాలంటే సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం తప్పనిసరి అని సూచిస్తున్నారు. ఇప్పటివరకు అడవుల సమస్యను చాలామంది కేవలం "స్మగ్లింగ్" లేదా "లా అండ్ ఆర్డర్" కోణంలో మాత్రమే చూశారు. కానీ "ది ఫారెస్ట్ డెస్ట్రాయర్" డాక్యుమెంటరీ ఒక కొత్త కోణాన్ని ప్రపంచానికి చూపించింది. "అడవిని నరికేవాళ్లకంటే... నరికివేత ఆగకుండా చూసే బలహీన వ్యవస్థలే పెద్ద ప్రమాదం" అన్న సందేశాన్ని ఇది బలంగా వినిపించింది.

**చేతల్లో చూపించాల్సిన సందర్భం వచ్చేసింది**

ఇప్పుడిది కేవలం ఒక శాఖ పరువు సమస్య కాదు. ఇది రాష్ట్ర పర్యావరణ భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా మారుతోంది. శేషాచలం వంటి అరుదైన జీవ వైవిధ్య ప్రాంతాలు అంతర్జాతీయ డాక్యుమెంటరీల్లో "ఫారెస్ట్ డెస్ట్రాయర్" కథలుగా మారుతుంటే... ప్రభుత్వం కేవలం ఖండనలు, సమీక్షలతో సరిపెడితే పరిస్థితి మారదని పర్యావరణ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ స్థితిలో పవన్ కళ్యాణ్ ప్రకృతి ప్రేమికుడినని, అందుకే ఏరికోరి అటవీశాఖ తీసుకున్నానని చెప్పడం భావోద్వేగ ప్రసంగాల వరకే పరిమితం కాకూడదు. ఎందుకంటే ఇప్పుడాయన వద్ద చర్యలు తీసుకునే అధికారమే కాదు, తీసుకోవాల్సిన సరైన సందర్భమూ వచ్చింది. అడవులపై ప్రేమను ఇప్పుడు పరిపాలనా నిర్ణయాల ద్వారా నిరూపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వినిపిస్తోంది.

**కీలక అధికారుల పనితీరులపై ఆడిట్ ఉండాలి**

అధికార వర్గాల అభిప్రాయం ప్రకారం ముందుగా అటవీశాఖలో భారీ పరిపాలనా శుద్ధి అవసరం కనిపిస్తోంది. ముఖ్యంగా శేషాచలం, ఎర్రచందనం బెల్ట్, వన్యప్రాణి జోన్‌లలో పనిచేస్తున్న కీలక అధికారులపై స్వతంత్ర పనితీరుపై ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఏ జిల్లాలో ఎన్ని అక్రమ నరికివేతలు జరిగాయి? ఎన్ని కేసులు నమోదయ్యాయి? ఎంతమందికి శిక్షలు పడ్డాయి? ఎన్ని కేసులు మధ్యలోనే వీగిపోయాయి?, అందుకుగల కారణాలేంటి? అనే అంశాలపై పబ్లిక్ డాష్‌బోర్డ్ తీసుకురావాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం డీఎఫ్‌వోలు, రేంజర్లు, బీట్ అధికారులు నిజంగా అడవుల్లో ఎంతసేపు గడుపుతున్నారు? ఎన్ని ఫీల్డ్ విజిట్లు చేస్తున్నారు? అనే అంశాలను జీపీఎస్ ఆధారిత ఫీల్డ్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించాలని, బయోమెట్రిక్ హాజరు కంటే "ఫీల్డ్ హాజరు" కీలకమని చెబుతున్నారు.

**ఆర్థిక దర్యాప్తు లేకుండా అరికట్టలేం**

శేషాచలం ప్రాంతంలో ప్రత్యేక "రెడ్ శాండర్స్ ఇంటెలిజెన్స్ గ్రిడ్" ఏర్పాటు చేయాలని కూడా నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కువగా కూలీలను, చిన్నస్థాయి రవాణాదారులనే పట్టుకుంటున్నారని... కానీ అసలు అంతర్జాతీయ ఫైనాన్షియల్ నెట్‌వర్క్‌పై దృష్టి తక్కువగా ఉందని విమర్శలు ఉన్నాయి.

2లో

# అరుణాచలానికి రైలు

## - రాజంపేటవాసుల కల సాకారం - మూడేళ్ల డిమాండుకు గ్రీన్ సిగ్నల్ - గుంటూరు - తిరుపతి ఎక్స్‌ప్రెస్ పొడిగింపు




ఏపీ బ్యూరో (ప్రజాసీమ): రాయలసీమ భక్తులు, ముఖ్యంగా రాజంపేట - కడప - నంద్యాల ప్రాంత ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న అరుణాచలం రైలు కనెక్టివిటీకి కీలక ముందడుగు పడింది. ప్రస్తుతం గుంటూరు - తిరుపతి మధ్య నడుస్తున్న 17261/17262 ఎక్స్‌ప్రెస్‌ను తిరువన్నామలై (అరుణాచలం), విల్లుపురం, శ్రీరంగం మీదుగా తమిళనాడులోని తిరుచిరాపల్లి వరకూ పొడిగించేందుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపినట్లు రైల్వే వర్గాల్ల నుంచి బలమైన సమాచారం వెలువడింది. ప్రస్తుతం ఈ రైలు గుంటూరు నుంచి తిరుపతి వరకు నడుస్తోంది. ఈ మార్గంలో నంద్యాల, ప్రొద్దుటూరు, కడప, నందలూరు, రాజంపేట వంటి కీలక పట్టణాలు ఉన్నాయి. రైలు విస్తరణ జరిగితే ఈ ప్రాంత ప్రజలకు నేరుగా అరుణాచలం గుడికి చేరుకునే అరుదైన సౌకర్యం లభించనుంది.

**ప్రతిపాదన ఎలా మొదలైంది?**

రాయలసీమ నుంచి అరుణాచలం వెళ్లే భక్తుల సంఖ్య గత దశాబ్దంలో భారీగా పెరిగింది. ముఖ్యంగా పౌర్ణమి గిరిప్రదక్షిణ, కార్తీక దీపోత్సవం, శివరాత్రి సమయంలో వేలాది మంది భక్తులు రాజంపేట, కడప, నంద్యాల ప్రాంతాల నుంచి తిరువన్నామలైకి బయలుదేరుతున్నారు. కానీ నేరుగా రైలు లేకపోవడంతో తిరుపతి లేదా కాట్పాడి వరకు వెళ్లి అక్కడి నుంచి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను ప్రయాణికులు, భక్త సంఘాలు, రైల్వే ప్రయాణికుల ఫోరంలు పదేపదే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా గుంటూరు - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను తమిళనాడులోకి పొడిగిస్తే రైల్వేకు కూడా భారీ ఆదాయం వస్తుందని ప్రతిపాదనలు వెళ్లాయి. ఈ డిమాండ్‌కు సోషల్ మీడియా, రైల్వే ఫోరంలలో విశేష మద్దతు లభించింది.

**ఎందుకు ఇదే రైలును ఎంపిక చేశారు?**

17261/17262 గుంటూరు - తిరుపతి ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం రాత్రివేళల్లో రాజంపేట మీదుగా ప్రయాణిస్తోంది. ఈ రైలు ఇప్పటికే రాయలసీమలోని ప్రధాన పట్టణాలను కలుపుతోంది. తిరుపతిలో ఎక్కువసేపు నిలిపివేయకుండా అదే రేక్‌ను తమిళనాడులోకి పొడిగిస్తే అదనపు రేక్ అవసరం తగ్గుతుందని అధికారులు భావించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఈ రూట్ ద్వారా మూడు ప్రధాన ప్రయోజనాలు కనిపిస్తున్నాయి. రాయలసీమకు అరుణాచలం నేరుగా కలుస్తుంది. తిరువన్నామలై - విల్లుపురం - శ్రీరంగం ప్రాంతాలకు కొత్త కనెక్టివిటీ లభిస్తుంది. అంతర్గత తమిళనాడు - ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రయాణికుల రద్దీ పెరుగుతుంది. ప్రత్యేకంగా శ్రీరంగం, తిరుచిరాపల్లి వంటి ఆధ్యాత్మిక కేంద్రాలకు కూడా ఈ రైలు కనెక్ట్ కావడం పెద్ద ప్లస్‌గా మారనుంది.

**ఆమోదం ఎలా వచ్చింది?**

కొంతకాలంగా రైల్వే బోర్డు స్థాయిలో ఈ ప్రతిపాదనపై అధ్యయనం జరిగినట్లు సమాచారం. ప్రయాణికుల డిమాండ్, రూట్ సామర్థ్యం, రేక్ వినియోగం, ఆర్థిక ప్రయోజనాలపై సమీక్షలు జరిగాయని, చివరకు గుంటూరు - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను తిరుచిరాపల్లి వరకు పొడిగించేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని రైల్వే ఫోరంలలో సమాచారం వెలువడింది. అయితే అధికారిక టైమ్‌టేబుల్, అమలు తేదీ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ప్రస్తుతం టైమింగ్స్ సవరణ, ట్రాక్ స్లాట్ల కేటాయింపు, క్రాసింగ్ ప్లానింగ్ వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది.

**రాజంపేటకు భారీ ప్రయోజనం**

ఈ రైలు పొడిగింపులో అత్యధిక లాభం పొందే పట్టణాల్లో రాజంపేట ఒకటిగా కనిపిస్తోంది. ఇప్పటికే తిరుమల భక్తులకు కీలక మార్గంగా ఉన్న రాజంపేట ఇప్పుడు అరుణాచలం భక్తులకు కూడా ప్రధాన రైల్వే గేట్‌వేగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం అరుణాచలం వెళ్లాలంటే రాజంపేట నుంచి పలు మార్లు రైళ్లు మారాల్సి వస్తోంది. కొత్త విస్తరణతో నేరుగా రాత్రి ప్రయాణించి ఉదయానికే అరుణాచలం చేరుకునే అవకాశం ఏర్పడనుంది. దీంతో భక్తులతో పాటు చిన్న వ్యాపారులు, విద్యార్థులు, పర్యాటకులకు కూడా ప్రయోజనం కలగనుంది.

**అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు**

రైల్వే బోర్డు స్థాయిలో ఆమోదం వచ్చినట్లు సమాచారం ఉన్నప్పటికీ, దక్షిణ మధ్య రైల్వే మరియు దక్షిణ రైల్వే జోన్ల నుంచి తుది నోటిఫికేషన్ రావాల్సి ఉంది. టైమ్‌టేబుల్ ఖరారైన తర్వాతే ఈ రైలు ఎప్పటి నుంచి ప్రారంభమవుతుందో స్పష్టత రానుంది. కానీ మూడ్డేళ్లుగా సాగుతున్న డిమాండ్‌కు ఇప్పుడు కార్యరూపం దాల్చే దశ చేరుకోవడం మాత్రం రాయలసీమ భక్తులకు పెద్ద ఊరటనిచ్చే పరిణామంగా మారింది. ఈ సమాచారంతో ఉత్సాహపడిన భక్తులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

# భాకరాపేట లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన్ శర్మ



సిద్దవటం( ప్రజా సీమ) :భక్తులకు కోరిన కోరికలు తీర్చే భగవంతుడు హనుమంతుడు అని ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన్ శర్మ తెలిపారు మండలంలోని భాకరాపేట గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి మూల విరాట్ విగ్రహానికి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మధుసూదన్ శర్మ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి పుట్టినరోజు పురస్కరించుకొని, కుంకుమార్చన, ఆకు పూజ, అభిషేకాలు వంటి విశేష పూజా కార్యక్రమాలు జరిపి వచ్చిన భక్తులకు గ్రామస్తుల సహకారంతో అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారని, మంగళవారం రోజున జయంతి వేడుకలు జరగడం ప్రజలకు శుభ సూచికమని స్వామివారి విగ్రహానికి లక్ష్మీ నరసింహ అభిషేక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు







వేంపల్లి (ప్రజాసీమ) : పులివెందుల నియోజవర్గం చక్రాయపేట మండలం గండి క్షేత్రానికి విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమాన్ జయంతి సందర్భంగా గండి క్షేత్రంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట టిడిపి నాయకులు కొన్ని అంశాలపై చర్చించడం జరిగింది. అందుకు సానుకూలంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. కడప జిల్లా అధ్యక్షుడు చదివిరాళ్ల భూపేష్ రెడ్డి ,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ,జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్, రద్దు దురదృష్టకరం : డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: 22 లక్షల మంది విద్యార్థులు రాసిన నీట్ పరిక్ష పేపర్ లీక్ అవడం, ఆ పరిక్ష రద్దు చేయడం చాలా దురదృష్టకరం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఇది ఒక మచ్చుతునక అని, మోడీ 12 ఏళ్ల పాలనలో దాదాపు 89 సార్లు పరిక్ష లీక్, రద్దు అయ్యిందని ధ్వజమెత్తారు. దీంతో తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించలేని పనికిమాలిన ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం తయారైందన్నారు. ఆ విధ్యార్థుల తల్లిదండ్రులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పవన్ కళ్యాణ్ ప్రేమకు పరీక్ష

హవాలా, షెల్ కంపెనీలు, ఫేక్ ఎగుమతి మార్గాలు, పోర్ట్ కనెక్షన్లు, విదేశీ కొనుగోలుదారుల వరకు వెళ్లే డబ్బుల విషయంలో దర్యాప్తు లేకుండా ఎర్రచందనం మాఫియాను పూర్తిగా అరికట్టడం అసాధ్యమని చెబుతున్నారు. ఇక కంపా నిధుల వినియోగంపై సోషల్ ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం కూడా తీవ్రంగా వినిపిస్తోంది. వేల కోట్ల రూపాయలు అడవుల అభివృద్ధి పేరుతో ఖర్చవుతున్నప్పటికీ... నిజంగా అడవుల్లో మార్పు ఎంత వచ్చింది? నాటిన మొక్కలు ఎంతవరకు బతికాయి? డ్రోన్లతో మానిటరింగ్ జరుగుతోందా? అక్రమ ఆక్రమణల మ్యాపింగ్ ఉందా? అనే అంశాలను ప్రజల ముందుంచాలని పర్యావరణ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వశాఖకే ప్రత్యక్ష బాధ్యత**

వన్యప్రాణి సంరక్షణలో కూడా పూర్తిగా థర్డ్‌పార్టీలపై ఆధారపడే ధోరణిని తగ్గించాలని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తాబేళ్ల నుంచి ఏనుగుల వరకు అనేక అంశాల్లో స్వచ్ఛంద సంస్థలే ఎక్కువగా కనిపిస్తున్నాయని... ప్రభుత్వ శాఖ ప్రత్యక్ష బాధ్యత తీసుకునే వ్యవస్థ మళ్లీ బలపడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రతి పనినీ ఔట్‌సోర్సింగ్ బృందాలు, కాంట్రాక్ట్ వ్యవస్థలు, బయటి సంస్థల చేతుల్లో పెట్టడం వల్ల అసలు అటవీశాఖ ఫీల్డ్ సామర్థ్యం బలహీనపడుతోందన్న విమర్శలు ఉన్నాయి. అడవులను కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం క్రమంగా కార్యాలయాలకు పరిమితమవుతోందని చెబుతున్నారు.

**పర్యావరణ పరరక్షకుడుగా గుర్తింపు**

ఇప్పుడిది పవన్ కళ్యాణ్‌కు ఒక రాజకీయ అవకాశమూ కావొచ్చు... లేదా పెద్ద హెచ్చరికగానూ మారొచ్చు. ఎందుకంటే అడవులను కాపాడటం అంటే కేవలం చెట్లను కాపాడటమే కాదు, భవిష్యత్ తరాల జీవన హక్కును కూడా కాపాడటం. అటవీశాఖను నిజంగా సంస్కరించి, శేషాచలం మాఫియాపై కఠిన యుద్ధం ప్రకటించి, పారదర్శక వ్యవస్థ తీసుకొస్తే... అది ఆయనకు "పర్యావరణ పరిరక్షకుడు" అనే ప్రత్యేక గుర్తింపును తీసుకురాగలదని విశ్లేషకులు చెబుతున్నారు. లేకపోతే మాత్రం ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ గర్వకారణమైన శేషాచలం అడవులు, భవిష్యత్తులో ప్రపంచ డాక్యుమెంటరీల్లో "నాశనమైన అడవుల కథ"గా మాత్రమే మిగిలిపోయే ప్రమాదం ఉందన్న ఆందోళనలు పర్యావరణ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

# శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రారంభం

## - అత్యవసర గుండె జబ్బులకు ఉచిత చికిత్స - కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.బాలకిషోర్



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,ప్రశాంత్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రి నందు అత్యవసర గుండె జబ్బుల చికిత్స కోసం డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలు అంబాటులోకి వచ్చాయని ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.బాల కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గుండె పోటు,తీవ్రమైన ఛాతీనొప్పి, హైబీపీ వంటి అత్యవసర పరిస్థితుల్లో రోగులను హడావిడిగా తిరుపతి,బెంగళూరుకు తరలించాల్సిన అవసరం లేకుండా మదనపల్లెలోనే నిమిషాల వ్యవధిలో ప్రాణరక్షక వైద్యం అందుబాటులోకి వచ్చిందని గోల్డెన్ అవర్‌లో వైద్యం అందితే ప్రాణాలు కాపాడవచ్చునని పేర్కొన్నారు.గుండెపోటు వచ్చిన తర్వాత మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారని,ఈ సమయంలో చికిత్స అందితే 80 శాతం మంది రోగులను కాపాడవచ్చునని చెప్పారు.ఇప్పటి వరకు మదనపల్లి చుట్టుపక్కల ప్రజలు 2-3 గంటలు ప్రయాణించి తిరుపతి వెళ్లేలోపు పరిస్థితి విషమించేదని,ఇప్పుడు ఆ సమస్య తీరిపోయిందన్నారు.ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ తమ దగ్గర యాంజియోగ్రామ్,యాంజియోప్లాస్టీ,స్టెంట్,పేస్‌మేకర్ వంటి అన్ని సేవలు పూర్తిగా ఉచితమని వివరించారు.ఎన్టీఆర్ వైద్య సేవ కింద 24/7 అత్యవసర కార్డియాక్ విభాగం,గుండె పోటు,తీవ్రమైన బీపీ కేసులకు తక్షణ వైద్యం,యాంజియోగ్రామ్,యాంజియో ప్లాస్టీ,క్యాథ్ ల్యాబ్ సౌకర్యం,ఐసీయూ,కార్డియాక్ మానిటరింగ్,24 గంటలు స్పెషలిస్ట్ పర్యవేక్షణ ఉందన్నారు.ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు,ఈహెచ్ఎస్ కార్డు కలిగి వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉన్న కుటుంబాలన్నింటికీ ఈ సేవలు వర్తిస్తాయన్నారు.అత్యవసర సమయంలో నేరుగా ఆసుపత్రికి రావచ్చునని ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు,ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.అత్యవసర హెల్ప్‌లైన్ కోసం 8125001531కు సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఎమ్మెల్యే జహా చేతుల మీదుగా ఆవో ఉర్దూ సీఖే పుస్తకావిష్కరణ

## - హాజరైన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్,వైస్ చైర్మన్






మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ హాజీ మహమ్మద్ ఫరూక్ షుబ్లీ మరియు రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లి శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా కార్యాలయంలో ఆవో ఉర్దూ సీఖే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.మదనపల్లి నియోజకవర్గంలోని ఉర్దూ భాషాభిమానులు,కవులు, పండితుల సమక్షంలో చిన్నారులకు మరియు ఉర్దూ భాషపై ఆసక్తి కలిగిన వారికి ఆవో ఉర్దూ సీఖే పుస్తకాలను అందజేసి,ఎమ్మెల్యే చేతుల మీదుగా పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ ఫరూక్ షుబ్లీ సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తూ రాష్ట్రంలో ఉర్దూ భాష అభివృద్ధి కోసం విశేష కృషి చేయడం అభినందనీయమన్నారు.ఉర్దూ భాష అభివృద్ధికే ఆవో ఉర్దూ సీఖే ముఖ్యఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైనార్టీ నాయకులు,కూటమి నాయకులు,ఉర్దూ భాషాభిమానులు మరియు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థులచే బెంగళూరు ట్రెసా మోటార్స్ సందర్శన

## - రోబోటిక్ భాగాల రూపకల్పన,అమరిక పరిశీలన






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు డేటా సైన్స్ విభాగం వారు మిట్స్ ఇండస్ట్రీ రిలేషన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకునే లక్ష్యంతో మంగళవారం బెంగళూరులోని ట్రెసా మోటార్స్ సంస్థకు విద్యా పారిశ్రామిక సందర్శనను నిర్వహించారు.ఇందులో భాగంగా రోబోటిక్స్ నిపుణులు రోబోట్ల రూపకల్పన,తయారీ ప్రక్రియ,ఆధునిక సాంకేతికతలు,పరిశ్రమల్లో రోబోట్ల వినియోగం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు తయారీ విభాగాన్ని సందర్శించి రోబోటిక్ భాగాల రూపకల్పన,అమరిక విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్శనలో ట్రెసా మోటార్స్ సంస్థ సీనియర్ రోబోటిక్స్ ఇంజనీర్ మనోజ్ మాట్లాడుతూ రోబోటిక్ భాగాల తయారీలో అవసరమయ్యే ఖచ్చితత్వం,ప్రణాళిక మరియు సాంకేతిక నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు.ముఖ్యంగా హ్యూమనాయిడ్ రోబోట్లతో విద్యార్థుల ప్రత్యక్ష పరస్పర చర్య కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.హ్యూమనాయిడ్ రోబోట్ల పనితీరు,కదలిక నియంత్రణ,సెన్సర్లు మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందారు.ఈ పారిశ్రామిక సందర్శన ద్వారా విద్యార్థులు రోబోటిక్స్,ఆటోమేషన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలపై విలువైన జ్ఞానాన్ని పొందడమే కాకుండా భవిష్యత్ ఉపాధి అవకాశాలపై కూడా స్పష్టమైన అవగాహనను సంపాదించారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ మరియు బి.విద్యాశ్రీ అధ్యాపక బృందం మరియు మొత్తం 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## - అధికారుల విచారణకు తాను సిద్ధం
## - టిడిపి యువనేత ఎన్.బాలకృష్ణా రెడ్డి స్పష్టం



మదనపల్లె (ప్రజా సీమ) : కురబలకోట మండలం,అంగళ్లు గ్రామ రెవెన్యూ పరిధిలోని యర్రజేనివారిపల్లికి చెందిన ఎన్.బాలకృష్ణా రెడ్డి తనపై వస్తున్న భూ కబ్జా ఆరోపణలను ఖండించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రెడ్డమ్మ అనే మహిళ చేసిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవమని,తనపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదన్నారు.గత 150 ఏళ్లుగా మా తాతముత్తాతల నుంచి వస్తున్న వారసత్వ భూమిని మాత్రమే చట్టబద్ధంగా ఆన్లైన్ చేసుకున్నామన్నారు.కానీ రెడ్డమ్మ తన భర్త అమర్నాథ్ రెడ్డితో కలిసి భూ కబ్జాదారులతో చేతులు కలిపి,మాకు చెందిన ఒక ఎకరం భూమిని 2023లో ఆక్రమించి ఇతరులకు విక్రయించారని ఆరోపించారు.వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి,జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి అధికారులను సైతం తప్పుదోవ పట్టించేలా తన నిరాధారోపణలు చేస్తూ అర్జీలు ఇస్తున్నారని మండిపడ్డారు.మండల రెవెన్యూ అధికారులు ఎంతో పారదర్శకంగా రీ-సర్వే పూర్తి చేస్తుంటే,వారిపై నిందలు వేయడం సబబు కాదన్నారు.జిల్లా అధికారులు విచారణకు వస్తే మా వద్ద ఉన్న పూర్తి ఆధారాలను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# కాన్సర్ తో అనాధగా తనువు చాలించిన మహిళ

## - మానవతా దృక్పథంతో భోళాశంకర్ సేవా సమితి అంత్యక్రియలు



రైల్వే కోడూరు (ప్రజా సీమ )తిరుపతి జిల్లా కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద రైల్వే కోడూరు మండలానికి చెందిన గురుమూర్తి పల్లి నివాసి అయినా బెల్లంకొండ సునీత అనే వివాహిత మహిళ ఇంటిని వదిలేసి గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే కోడూరు పట్టణంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆ మహిళకు క్యాన్సర్ వ్యాధి సోకి ఇబ్బందులు పడుతున్న సమయంలో భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర మరియు చెన్నం శెట్టి రమేష్ బాబుల దృష్టికి రావడంతో గతంలో వైద్యం అందించడం కూడా జరిగింది వైద్యం అందించిన పిమ్మట డాక్టర్ల సూచన మేరకు తిరుపతిలోని క్యాన్సర్ హాస్పిటల్ కు తరలించడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికీ క్యాన్సర్ సోకిన మహిళకు అటెండర్ గా ఓ మహిళ కావాలని చెప్పడంతో ఎవరు ముందుకు రాలేదని బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర తెలియజేశారు. టోల్గేట్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద క్యాన్సర్ వ్యాధి బారిన పడి ఆఖరిస్థితి లో మహిళ చనిపోయిందని స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న భోళాశంకర్ సేవా సమితి అధ్యక్షులు సభ్యులు అక్కడ చేరుకొని స్థానిక పోలీసు మరియు గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం అందించి ఆ మరణించిన మహిళకు భర్త, కొడుకు మరియు దివ్యంగురాలైన అక్క ఉన్నప్పటికీ ఓ అనాధ మాదిరిగా రోడ్డుపై చనిపోవడం అక్కడినుండి బోలా శంకర్ సేవాసమితి ద్వారా స్థానిక స్మశాన వాటికలో ఆ మహిళ అంత్యక్రియలు వారి చేతుల మీదుగా జరిపించడం మానవతా దృక్పథానికి ఈ ఘటన దోహదపడుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మందల నాగేంద్ర మాట్లాడుతూ చనిపోయిన మహిళ కు గతంలో మేము పలుమార్లు ఆసుపత్రి లో చికిత్స చేయించడం జరిగిందని మెరుగైన వైద్యం కోసం తిరుపతి క్యాన్సర్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లే విధంగా కూడా మేము చర్యలు చేపట్టామని అయినప్పటికీ ఎవరు సహాయ సహకారాలు అందించకపోవడంతో స్థానికంగా చికిత్స అందిస్తూ రావడం జరిగిందని దురదృష్టవశాత్తు క్యాన్సర్ తో మంగళవారం ఆమె చనిపోవడం అందరూ ఉన్నప్పటికీ మా సేవా సమితి ద్వారా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోలా శంకర్ సేవా సమితి సభ్యులు పెనుకొండ సుబ్బరాయుడు, మందల ప్రమోద్, శంకరయ్య , పంచాయతీ సిబ్బంది అనిల్, పోలీస్ శాఖకు సంబంధించి విజయ్ పాల్గొన్నారు.

# మెంటర్ లకు కనీస కాలపరిమితి వేతనం పొడిగింపు

## - జీఓ 78 విడుదల చేసిన ఉన్నత విద్యాశాఖ
## - మంత్రి లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఆర్జియూకేటీ పరిధిలోని నూజివీడు, ఒంగోలు, ఆర్కేవ్యాలీ, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న మెంటర్ లకు కనీస కాలపరిమితి వేతనం(ఎంటిఎస్) పొడిగిస్తూ ఏపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు మంగళవారం జీఓ నెం.78 ని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ విడుదల చేసింది. గతంలో జారీ చేసిన జీఓ నెం.5 ప్రకారం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సవరించిన పే స్కేల్ ప్రకారం ఎంటిఎస్ పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎదుపుగంటి శేషుకుమార్ మరో 43 మంది మెంటర్ లు తమకు కూడా ఎంటిఎస్ వేతనాన్ని చెల్లించాలని హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ ఎంటిఎస్ వేతనాన్ని చెల్లించాలని మధ్యంతర ఉత్తర్వులను ఆదేశించింది. అలాగే క్యాంపస్ వసతి గృహాల నుండి ఖాళీ చేసిన 10 మంది పిటిషనర్లకు ఎటువంటి మినహాయింపు లేకుండా పూర్తి ఎంటిఎస్ వేతనాన్ని విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల ప్రకారం ఎంటిఎస్ వేతనం విడుదలకు ఎటువంటి అభ్యంతరాలు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో ఆర్జియూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో పనిచేస్తున్న మెంటర్ లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఆర్జియూకేటీ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, నాలుగు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

## - టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు - మెగా జాబ్ మేళా పోస్టర్ విడుదల



రాజంపేట(ప్రజా సీమ)రాజంపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఈనెల 17వ తేదీన భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా ను రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. మంగళవారం ఈ జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన యువతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో చదువుకుని ఖాళీగా ఉన్న యువతకు మంచి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నాయని, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. పదవ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్ చేసిన అభ్యర్థుల వరకు అందరికీ వారి విద్యార్హతలకు తగ్గట్టుగా అవకాశాలు ఉంటాయని వివరించారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మార్గనిర్దేశంలో యువతకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే తమ లక్ష్యం అని, రాజంపేట పరిసర ప్రాంతాల్లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని జగన్మోహన్ రాజు కోరారు.రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత గల ప్రతి నిరుద్యోగి ఈ మేళాకు హాజరై తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్,తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు పాండు రాజు, క్లస్టర్ ఇంచార్జ్ చలపతి గౌడ్,డాక్టర్ నవీన్,సింగిల్ విండో డైరెక్టర్ పరశురామ్ ,మొహమ్మద్ అలీ,హరీష్,అజ్మత్ అలీ,వంశీ,మధు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి పురస్కరించుకొని పూజలలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి



ఓబులవారి పల్లె (ప్రజాసీమ )తిరుపతి జిల్లా ఓబులవారి పల్లె మండలం మంగళవారం నాడు శ్రీ హనుమ జయంతి పురస్కరించుకొని రాజంపేట పోలి చెరువు గట్టుమీద పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం, మంగపేట నీరుపల్లి ఆంజనేయస్వామి గుడిలో మరియు అప్పగుంట ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయలసీమ జోన్ బూత్ కన్వీనర్ డిఆర్యుసిసి గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ పల్లెం భరత్ కుమార్ రెడ్డి. పెద్ద ఓరంపాడు చెరువుకట్ట వద్ద వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది

# భయానక వాతావరణం సృష్టిస్తున్న కూటమి నేతలు

## - మాజీ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు



రైల్వే కోడూరు (ప్రజా సీమ )తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్న వైస్సార్సీపీ కార్యకర్త కుటుంబ సభ్యులైన మల్లెల, మహేష్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, సుబ్బమ్మ, మరియు వారి కుటుంబ సభ్యులపై కూటమి పార్టీ కి చెందిన పలువురు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంట్లోకి చొరబడి వారిపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో వారు గాయాలుపాలు కాగా మాజీ శాసనసభ్యులు వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు బాధితుని స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి, ఎవరూ అధైర్యాపడొద్దని వైస్సార్సీపీ పార్టీ తాను ఎప్పుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారికీ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, మాదినేని వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, సూరి,ఎంపీటీసీ గని (రాజా ), నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణమ్మ, సిద్దయ్య, డీవీ రమణ, తాడి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పఠనం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదం

## - వేసవి శిక్షణ శిబిరంలో టిఎస్ఏ కృష్ణమూర్తి స్పష్టం



మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరం జరుగుతోంది.మంగళవారం ఇందులో భాగంగా జరిగిన కార్యక్రమంలో ప్రపంచ మాతృ దినోత్సవం విశిష్టతను విశ్రాంత బొటానికల్ అధ్యాపకురాలు జి.భవానీ దేవి పిల్లలకు వివరించారు.మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు నుండి ప్రఖ్యాత రచయిత,ప్రముఖ శిశు వైద్య నిపుణులైన డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి పంపించిన కృతి కావ్యం అమ్మ,పిల్లలలో వాగ్ధాటిని పెంపొందించడానికి ఉపయోగపడే అంశాలతో ఉన్న ప్రభాకరరెడ్డి అనువాద గ్రంథం ప్రపంచ ప్రసిద్ధ ప్రసంగాలు గ్రంథాలను వసంతకుమారి ద్వారా గ్రంథాలయానికి,రెండు ప్రతులు వేసవి శిక్షణ శిబిర నిర్వాహకులు రిటైర్డ్ బొటానికల్ లెక్చరర్ జి.భవానీ దేవికి ప్రముఖ నవలా రచయిత టీ.ఎస్.ఏ కృష్ణమూర్తి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,పాఠకులు,శిక్షణ పొందుతున్న విద్యార్థులు జయమ్మ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు

## బ్రాహ్మణ వీధిలో ప్రత్యేక పూజలు అన్నదానం



చిట్వేలి(ప్రజా సీమ): చిట్వేలి మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయస్వామి, ఆలయంలో స్వామి వారి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణ వీధి కి సంబంధించిన పెద్దలు ఆలయ నిర్వహకులు అందరూ కలిసి స్వామివారి కైకర్యాలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం, మధ్యాహ్నం భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం ఆంజనేయ స్వామి పల్లకిపై గ్రామంలో భక్తులకు దర్శనమిచ్చారు. మేళ తాళాలతో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామి వారి అలంకారం ప్రత్యేక కైంకర్యాలు ఆలయ ప్రధాన అర్చకులు అరవింద శర్మ, నిర్వహించారు. స్వామివారు గ్రామోత్సవం అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని అందజేశారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# వైకాపా నాయకుల నిర్లక్ష్యమే ప్రజలకు శాపం

**- అన్నమయ్య ప్రాజెక్టు నేలమట్టం పాపం వైసీపీ దే - అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకుంటాం - చమర్తి జగన్ మోహన్ రాజు**

**- పులపత్తూరు,సీతారాంపురం టిడిపి పార్టీ గ్రామ సమావేశాలకు హాజరైన చమర్తి**






రాజంపేట(ప్రజా సీమ)వైసీపీ నాయకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారి,అన్నమయ్య డ్యాం నేలమట్టం అయ్యిందని, ఆనాడు అధికారంలో లేకపోయినా చంద్రబాబు అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా నిలిచారని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం నాడు రాజంపేట మండల పరిధిలోని పులపత్తూరు మరియు సీతారాంపురం "తెలుగుదేశం పార్టీ - గ్రామ పార్టీ సమావేశాల"కు చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పింఛా డ్యామ్ కొట్టుకుపోయి భారీగా వరద నీరు వస్తుందని సమాచారం ఉన్నా కూడా,కేవలం అన్నమయ్య డ్యామ్ కింద ఉన్న వందలాది టిప్పర్లు,జెసిబిలు వంటి మిషనరీని జాగ్రత్తగా చేసుకోవడానికి సరైన సమయంలో గేట్లు ఎత్తలేదు అని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఇసుక దోపిడి లూటీ కారణంగానే డ్యామ్ కొట్టుకుపోయిందని,దాదాపు 40 మంది చనిపోతే నాటి జగన్ ప్యాలెస్ నుంచి బయటికి రాలేదని,కంటి తుడుపు చర్యక పరదాల చాటున బాధితులను జగన్ పరామర్శించారని చమర్తి ఎద్దేవా చేశారు.త్వరలోనే డ్యామ్ పునర్నిర్మాణం చేపడతామని,బాధితులకు పక్కా గృహాలు నిర్మిస్తామని,అన్ని విధాలా అండగా ఉంటామని చమర్తి జగన్ మోహన్ రాజు భరోసానిచ్చారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి,సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం పట్ల పలు ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు అయా గ్రామ పార్టీ నాయకులతో సమావేశమై పార్టీ ప్రతిష్ట,అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులకు చమర్తి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్రాయుడు గారు,సింగల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,నీటి సంఘం చెరువు చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు నాయుడు,సీతారాంపురం గ్రామ అధ్యక్షులు ధరూరు కృష్ణ చైతన్య నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున నాయుడు ళి టెక్సమో మల్లిరి సీనియర్ నాయకులు దాసరి కళాధర్, సీనియర్ నాయకులు పత్తిపాటి రవికుమార్ నాయుడు,పులపత్తూరు గ్రామ అధ్యక్షులు గంధం మల్లికార్జున రాజు,బూత్ కన్వీనర్లు బుర్లగుంట శివకుమార్ రాజు,వెంకటేశ్వర్లు నాయుడు,సింగల్ విండో డైరెక్టర్ పరుశరామ్ నాయడు,మాజీ సర్పంచ్ ధరూరు నరసింహులు,ఎస్సీ నాయకులు రవి,నారా వెంకటేశ్వర్లు,ఎద్దుల పల్లె లక్ష్మీనారాయణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

**- నోయిడా కార్మికులపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలి**

**- కనీస వేతనం రూ.35 వేలు చెల్లించి,ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



మదనపల్లె (ప్రజా సీమ) : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఒక ప్రధాన పారిశ్రామిక నగరం అయిన నోయిడా పారిశ్రామిక కార్మికులు చేస్తున్న పోరాటానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. మంగళవారం నేషనల్ డిమాండ్స్ డే సందర్భంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మదనపల్లిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ నోయిడాలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ చర్యలను వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే వారిపై దాడులు చేయడం,అరెస్టులు,బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడం దారుణమన్నారు. ముఖ్యంగా 8 గంటల పనిదినాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని,ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని,కార్మికులకు కనీస వేతనం రూ. 35 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని,కార్మికులపై దాడులు,వేధింపులు నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే చర్యలను ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోందని,కార్మికుల న్యాయమైన పోరాటాలకు సంఘీభావంగా నిలుస్తామని సాంబశివ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్,మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా,జానకి,ఇంద్రాణి,రాధా,చంద్ర,నర్సింహులు,కదిరప్ప,ఆనంద తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతం,రాష్ట్ర అభివృద్ధిలో పల్లా శ్రీనివాసరావు కృషి అమోఘం

**- పచ్చిపాల తులసి రామకృష్ణ ఆచారి ప్రశంసలు**







మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ ఒక సమర్థవంతమైన నేత అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి పట్టణంలో పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పచ్చిపాల రామకృష్ణ ఆచారి హాజరై పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నాడని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు పూర్తి సహకారం అందిస్తూ ఏపీ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా గాజువాక ఎమ్మెల్యేగాప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపిస్తున్నార న్నారు. ఆయన సమర్థతను గుర్తించి రెండవసారి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం శుభ సూచకమన్నారు. పార్టీ అభివృద్ధి,కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న శ్రీనివాసరావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

# ధైర్యసాహసాలు,భక్తి భావానికి ప్రతీక ఆంజనేయుడు

**- హనుమంతుడి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలి**

**- వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్ష**





మదనపల్లె (ప్రజా సీమ): హనుమంతుడు అత్యంత శక్తివంతంగా, భక్తిభావానికి నిలువెత్తు రూపమైన ధీశాలిగా రామాయణంలో శ్రీరాముని అత్యంత నమ్మకమైన బంటుగా,సీతా అన్వేషణలో లంకను దహించి,లక్ష్మణుని ప్రాణాలు కాపాడి,రామ - రావణ యుద్ధంలో కీలక పాత్ర పోషించి,వాయుపుత్రునిగా,శివాంశ సంభూతునిగా కొలువబడే అష్టసిద్ధులు కలవాడు చిరంజీవిగా కుల,మతాలకు అతీతంగా కొలిచే ఆంజనేయుడు అని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. ఆంజనేయస్వామి భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక వైకాపా నాయకుల ఆత్మీయ ఆహ్వానం మేరకు హనుమాన్ జయంతి వేడుకలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. మదనపల్లె టౌన్ కాట్లాటపల్లి రోడ్డులోని ప్రసన్న ఆంజనేయ స్వామి మరియు చౌడేశ్వరి ఆలయం సమీపంలోని అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయాల వద్ద కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. పూలమాలలు వేసి దుశ్శాలువలతో సన్మానించారు. అనంతరం స్దానిక నాయకులు,భక్తులతో కలిసి ప్రత్యేక పూజలలో పాల్గొని,తీర్ధప్రసాదాలు స్వీకరించారు. స్థానికులతో కలిసి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత,సామరస్యం,మానవ విలువలు పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రయాణాలు, శుభకార్యాలకు వెళ్లే సమయంలో ఆంజనేయస్వామికి పూజలు చేసి వెళ్ళడం ఆనవాయితీ అన్నారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసే వారు,ముఖ్యంగా ఘాట్ రోడ్లలో ఆంజనేయస్వామి ఆలయాలు వుంటాయని,అక్కడ పూజలు చేసి వెళ్ళడం ద్వారా ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణం సజావుగా జరుగుతుందని నమ్మకమన్నారు. ఆంజనేయస్వామిని పూజించడం,తలచుకోవడం ద్వారా శక్తి,ధైర్యం, నూతనోత్సాహం,గ్రహపీడల విముక్తి కలుగుతుందని భక్తుల నమ్మకం అన్నారు. ఈ సందర్భంగా ప్రజల శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్ధి,యువతకు మంచి భవిష్యత్తు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వీఎస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఎస్.వి రమణ,ఈశ్వర్ నాయక్,నాయకులు రఘునాథ రెడ్డి,లక్ష్మీ నారాయణ,పురుం సహదేవ,మధు,ఉప్పు రామచంద్ర,విష్ణువర్ధన్ రెడ్డి,జీవీ ప్రసాద్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వడిగలశ్రీకాంత్,చరణ్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీ గణపతిని సన్మానించిన యాదవ సంఘం నాయకులు

**- కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని ధీమా**




మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి ఏడవ అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా ఇటీవల ప్రముఖ న్యాయవాది జే.గణపతి నియమితులైన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం మదనపల్లి నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రాజు,జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్, కార్యవర్గ సభ్యులు రెడ్డెప్ప యాదవ్,మల్లయ్య యాదవ్,వెంకటరమణ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,చంద్రశేఖర్,శంకర తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన జే.గణపతిని ఏపీపీగా నియమించడం శుభ పరిణామమన్నారు. న్యాయవాదిగా ఎన్నో కేసులను పరిష్కరించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఏపీపీగా ఆయన కేసులకు సత్వర పరిష్కారం చూపి,సామాన్యులకు న్యాయం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నతమైన స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏపీపీ గణపతి మాట్లాడుతూ మనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# చిన్నాపురంలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

చిన్నాపురం, మే 12: గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సేవా తత్పరతకు ప్రేరణగా, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆదేశాలు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మార్గదర్శకత్వంలో, కేడీసీసీ బ్యాంక్ సీఈఓ శ్యామ్ మనోహర్ పర్యవేక్షణలో కేడీసీసీ బ్యాంక్ చిన్నాపురం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభించారు. వేసవి మండుటెండల్లో ప్రజలకు చల్లని ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో రైతులు, కూలీలు, ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలకు చల్లని తాగునీరు, మజ్జిగ అందజేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, పంచాయతీ అధ్యక్షులు కాగిత గోపాలరావు, ఉపాధ్యక్షులు కట్రం నంచారయ్య, గ్రామ పార్టీ నాయకులు మరియు అన్ని పీఏసీఎస్ అధ్యక్షులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాఖ మేనేజర్ పి. ఫణికృష్ణ మరియు బ్యాంక్ సిబ్బంది సేవాభావంతో ప్రజలకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చే ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని నాయకులు పేర్కొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి పురస్కరించుకొని పూజలలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి





రాజంపేట(ప్రజా సీమ)మంగళవారం నాడు శ్రీ హనుమ జయంతి పురస్కరించుకొని రాజంపేట పోలి చెరువు గట్టుమీద పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం,మంగపేట నీరుపల్లి ఆంజనేయస్వామి గుడిలో మరియు అప్పగుంట ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని రాయలసీమ జోన్ బూత్ కన్వీనర్ డిఆర్యుసిసి గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ పల్లెం భరత్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఓరంపాడు చెరువుకట్ట వద్ద వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ కృపా కటాక్షం ఉంటే ఎంత పెద్ద సమస్య అయినా సులువుగా పరిష్కరించుకోవచ్చని, ధైర్యానికి మారుపేరు, నమ్మకానికి మరో రూపం, నమ్మిన వారి కోసం ఎంత దూరమైనా వెళ్లే తత్వం ఉన్న ఆంజనేయునీ కటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# చీ,,నీ,,యార్,,కథేంటి?

- గిల్లి వాసన చూడడమే వారి పని?
- సీనియర్లు కాస్త చీ ,,నీ,,యార్ గా మారుతున్నారా?
- అవకాశవాద రాజకీయాలతో సొంత పార్టీకే వెన్ను పోటా?
- పార్టీ కంటే సొంత ప్రయోజనాలకే వారి ప్రాధాన్యత?
- పార్టీని బలహీనం చేయడమే వీరి పనా?



ఏపీ బ్యూరో, (ప్రజా సీమ) ఏ పార్టీలోనైనా చాలాకాలం నుండి పనిచేస్తూ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన సీనియర్లకు పార్టీ అధిష్టానంతో పాటు అటు జిల్లాలోనూ ఇటు నియోజకవర్గాల్లోనూ, మండలాలలోనూ, గ్రామాలలోనూ ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. అయితే తెలుగుదేశం పార్టీలో ఒకప్పుడు సీనియర్ నాయకులు అంటే దండం పెట్టి వారి వద్ద వందనాలు నేర్చుకునే సంస్కృతి ఉండేది. అంటే తెలుగుదేశం పార్టీ సీనియర్లు పార్టీ పట్ల అంత నిబద్ధతతో, పార్టీ గెలుపు కోసం, క్యాడర్ కోసం నిత్యం పనిచేస్తూ స్థానికంగా ఇబ్బందులు ఉన్న అధిష్టానంతో తమ సీనియార్టీని నిరూపించుకుంటూ పార్టీకి సేవలు చేసిన చరిత్ర అనేకమంది సీనియర్ నాయకులు. అయితే ప్రస్తుతం కడప అన్నమయ్య జిల్లాలలో కొంతమంది నాయకులు తాము టిడిపి సీనియర్ల మంటూ పార్టీకే బొక్క పెట్టేలా వ్యవహరించడం, నిత్యం పార్టీపై, పార్టీ నాయకులపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేయడం, పార్టీకి ఇబ్బందులు కలిగించేలా నిరంతరం ఫిర్యాదులు చేస్తూ ఉండడం, అవతల పార్టీ వారితో కుమ్మక్కై తెలుగుదేశం పార్టీ వారిపై ఆరోపణలు చేస్తూ ఉండడం చూస్తుంటే కొందరు సీనియర్లు ను చేసే చేష్టాలకు ఛీ,, నీ,, యార్ అని కార్యకర్తలు బూతులు తిట్టే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అవసరాన్ని బట్టి కొందరు సీనియర్ నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ, తమ నచ్చిన నాయకుడు కోసం పనిచేసే నాయకులపై ఆరోపణలు చేస్తూ నిత్యం తెలుగుదేశం పార్టీలో గొడవలు సృష్టించేలా, తెలుగుదేశం పార్టీలోనే గతంలో మేము పొడి చేసాం, పార్టీని నిలబెట్టామంటూ డబ్బా కొట్టుకుంటూ తిరగడం తప్ప కనీసం ఎలక్షన్ జరిగితే తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేసిన పాపాన్ని కూడా పోలేదు. ప్రచారం సంగతి అటు ఉంచితే కొందరు సీనియర్లు ఏకంగా బూతుల్లోనే వైసీపీ పార్టీకి ఓటు వేయమని ఓటర్లకు చెప్పడం చూస్తుంటే వీళ్ళు సీనియర్ల లేక చీ నియర్ల అని కార్యకర్తలు తిట్టిపోస్తున్నారు.

**ఉనికి కోసం ఉడత ఊపులు**

సీనియర్ లంటూ దొరికిన కాడికి దోచుకోవడం, రాజకీయాలలో ఉన్నంతకాలం అది ఏ పార్టీ అయినా డబ్బే ప్రధాన లక్ష్యంగా పనిచేసే కొందరు తెలుగుదేశం సీనియర్ల వలన కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న అనేకమంది నాయకులు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే సీనియర్ లంటూ పేరు చెప్పుకుంటూ పార్టీ బలోపేతం చేయకుండా పార్టీని నాశనం చేసేలా వ్యవహరించడం ఒక ఎత్తు అయితే, వేరే పార్టీకి చెందిన నాయకులను ప్రమోట్ చేస్తూ వారి నుండి పదోపరకో సంపాదించుకునే లక్ష్యంతో పనిచేసే కొందరు సీనియర్ల వలన నిజాయితీగా పనిచేసే అనేకమంది సీనియర్లు మాటలు పడవలసిన పరిస్థితి. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన సీనియర్లకు కొదవలేదు. అటువంటి సీనియర్లకు పార్టీ ఎప్పుడూ సముచిత స్థానం కల్పిస్తోంది. అయితే కొంతమంది క్రమశిక్షణ లేకపోవడమే కాకుండా వీరికి పార్టీ పై గాని పార్టీ అధిష్టాన నిర్ణయాలపై కానీ పార్టీ కోసం పని చేస్తున్నా నాయకులు, కార్యకర్తలపై కానీ ఎటువంటి ప్రేమ గాని బాధ్యత గాని లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఎండిపోయిన బోరులో ఎంత కొట్టినా నీరు రానట్టే పార్టీ ముసుగులో పార్టీని భ్రష్టు పట్టించే కొందరు కాలం చెల్లిన నాయకుల వల్ల కూడా ఒక్క ఓటు వచ్చే అవకాశం ఎక్కడా లేదు.సీనియర్ల పేరుతో తమ స్వార్థం కోసం పార్టీని భ్రష్టు పట్టిస్తున్న నాయకుల పైన అధిష్టానం దృష్టి సారించి, నిజాయితీగా పనిచేసే నాయకులకు కార్యకర్తలకు పెద్దపీట వేస్తే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ఇప్పటికే స్థానిక ఎన్నికలలో ఈసీనియర్లు అంటూ చెప్పుకుంటున్న ఛీ నియర్లు ప్రతిపక్ష పార్టీలతో కుమ్మక్కై తెలుగుదేశం పార్టీలో చిచ్చుపెట్టి చలికాంచుకుని ఆ చలిలో తెలుగుదేశం పార్టీ నీ దెబ్బ కొట్టేందుకు కడప అన్నమయ్య జిల్లాలోని కొందరు కాలం చెల్లిందన్నాలు లాంటి చీనియర్ నాయకులు ఇప్పటి నుండే తెగ కష్టపడుతున్నారు. అమ్మ పెట్టదు అడక్కతినివ్వదు అంటే ఏంటో ఇలాంటి నాయకులను చూసి అర్థం చేసుకోవాలి. మీరు పార్టీకి పని చేయరు, పనిచేసేవారిని పని చేసుకొనివ్వరు. అందుకే స్వప్రయోజనాల కోసం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే నాయకుల పై దృష్టి సారించి అధిష్టానం వేగంగా నిర్ణయాలు తీసుకుంటే కడప అన్నమయ్య జిల్లాలో పార్టీకి భవిష్యత్తు ఉంటుంది. అసలు స్థానిక ఎన్నికల్లో గాని, ప్రధాన ఎన్నికల్లో కాని తెలుగుదేశం పార్టీ వైపు పనిచేయని వారే నేడు సీనియర్ నాయకులు అంటూ డబ్బా కొట్టుకుంటూ గబ్బు చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదవులుతీసుకుని పార్టీకి సేవ చేయమంటే మాకొద్దు బాబాయ్ అని మాట్లాడిన అనేకమంది నాయకులు నేడు తెలుగుదేశం పార్టీలో పార్టీకి పసుపు రంగు మేమే, సైకిళ్లకు చక్రాలు మేమే అంటూ రంగులు మారుస్తూ తెలుగుదేశం పార్టీ పతనానికి వేగంగా పనిచేస్తున్నారు. మరి ఇటువంటి ఛీ,, నీ,, యార్ నాయకులపై అధిష్టానం కూడా ఛీ,, నీ,, యార్ అని వేగంగా దృష్టి సారిస్తే ఇంటి దొంగల సంగతి వేగంగా పరిష్కరించవచ్చు. మరి చూడాలి పార్టీ కంటే తమ స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్న వారి భరతం పడతారేమో?

# ఎం రాచపల్లిలో ఆంజనేయ స్వామి భారీ విగ్రహ ప్రతిష్ట

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్




చిట్వేలి(ప్రజా సీమ) : చిట్వేలి మండల పరిధిలోని మైల పల్లె ,పంచాయతీ రాచపల్లి గ్రామంలో మంగళవారం, ఆంజనేయ స్వామి, జయంతిని పురస్కరించుకొని ఆ గ్రామంలోని ప్రజలు భారీ ఆంజనేయ స్వామి, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. మూడు రోజుల నుండి స్వామివారి ప్రతిష్టకు సంబంధించిన హోమాలు నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి యువ నాయకులు మాజీ సర్పంచ్ రాజు కుంట నరసింహ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా విగ్రహ ప్రతిష్ట అనంతరం భారీ ఆంజనేయ స్వామి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి స్వామివారి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అత్యంత శక్తివంతమైన శక్తిని ప్రసాదించాలని ఆ ఆంజనేయస్వామి, కృపా కటాక్షం ప్రజలపై ఉండాలని ఆయన తెలియజేశారు. మధ్యాహ్నం భారీ అన్న ప్రసాదాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు అత్యంత భాగ్యసభలతో గ్రామ ప్రజలందరూ కలిసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. 41 రోజులపాటు ఆ గ్రామంలో నియమనిష్టలతో స్వామివారి కైకర్యాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ఆంజనేయునికి ఘనంగా పూజలు

## వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు




సిద్ధవటం( ప్రజా సీమ ) :కడప చెన్నై జాతీయ రహదారి లోని హిందుస్థాన్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్రోలియం ప్రాంగణం లో వెలిసిన ఆంజనేయునికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట సమీపాన హిందుస్థాన్ పెట్రోలియం ప్రాంగణం వద్ద మంగళవారం హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా ఆంజనేయునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు ఘనంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా హిందుస్థాన్ పెట్రోలియం చీఫ్ డిపో మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు భగవంతుడు ఒక్కడే అని ప్రతి ఏటా పండుగ ఇలాగే జరుపుకోవాలని విధి నిర్వహణలో భాగంగా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయిల్ ట్యాంకర్ల అసోసియేషన్ సభ్యులు పి వెంకటరమణ నాయుడు, గని నాయుడు, డి దస్తగిరి, గోపికృష్ణ, దస్తగిరి సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి

రాజంపేట(ప్రజా సీమ) :వైబియన్ పల్లెలో వెలసి ఉన్న శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు వడమాల పూజ అభిషేకం ఆంజనేయ మంత్ర పారాయణం 54 సార్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఒక్కొక్కరు వాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు మహిళలు ఆలయ ప్రధాన అర్చకులు అపలాచారి సహా అర్చకులు రుక్మిణి స్వామి తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాదాల అందజేయడం జరిగింది.

# ఏపీఎండిసి సంస్థ, ప్రజలది, పోరాటాల ద్వారా కాపాడుకుందాం!

## - సంతకాల సేకరణ !!



రైల్వే కోడూరు నియోజకవర్గం (ప్రజా సీమ) : ఏపీఎండిసీ,హో బెరైటీస్‌హో సంస్థ, పరిరక్షణ కోసం, మంగళవారం రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేటలో,హో సిఐటియు నాయకురాలు, ఎస్.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అరుదైన ఖనిజం, ప్రభుత్వ పెద్దలు, సంస్థ అధికారులు, అవినీతి వల్ల, బంగారు బాతులాంటి, తెల్ల బంగారాన్ని, అప్పనంగా అమ్మేస్తున్నారని, సి అండ్ డి బరైటీస్ ధర తగ్గించి, 60 లక్షలు బల్క్ టెండర్ వల్ల సంస్థకు, ప్రభుత్వానికి, వేలకోట్ల రూపాయలు నష్టం జరుగుతుందని, ఆందోళన వ్యక్తం చేశారు. దాన్ని రద్దు చేస్తే, 20 సంవత్సరాల సంస్థ మనుగుడు సాగిస్తుందన్నారు. నేరుగా రాయిని విదేశాలకు అమ్మకుండా నిషేధించి , పౌడర్ మాత్రమే, ఎగుమతి చేయాలని, ఆలా చేయడం వలన, స్థానిక మిల్లులు, బాగుపడతాయని తెలిపారు. పౌడర్ వినియోగం కేవలం పెట్రోలు గ్యాస్, పరిమితం కాదని, దేశంలో 140 కోట్ల ప్రజలు, ఆరోగ్య సంబంధించిన, కెమికల్ ఫ్యాక్టరీల వల్ల, ఫార్మాసిటీ మందుల కంపెనీకి ఎంతో ఉపయోగపడుతుందని, ఇది దేశంలో, ఎక్కడ దొరకదని, మంగంపేటలో మాత్రమే దొరుకుతుందని, అవినీతి కుంభకోణాల వలన రెండు సంవత్సరాలలో ఈ ఖనిజం అంతరిస్తుందని,ఏపీ ఎండిసిని ఉద్యోగులు కార్మికులు ప్రజలందరూ కలిసి పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్, పి. రోజా, కో కన్వీనర్, వెంకట రమణ, ఏ రోజా, లతా, కళావతి, శాంతా, చిన్న చెంచులక్ష్మి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్‌లలో అగ్ని ప్రమాదాలపై అవగాహన







(ప్రజా సీమ), వేం 12,గుడివాడ: అగ్నిమాపక కేంద్ర పరిధిలోని ఏలూరు రోడ్డులో ఉన్న అన్నపూర్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు పద్మావతి హాస్పిటల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు అధికంగా సంభవించే అవకాశాలు ఉండటంతో హాస్పిటల్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో రోగులను భయాందోళనకు గురి కాకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని వివరించారు. ప్రత్యేకంగా ఐసియులో ఉన్న రోగులు, వృద్ధులు మరియు అత్యవసర చికిత్సలో ఉన్న వారిని ముందుగా తరలించే విధానంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ల్యాబ్‌లు, ఐసియు విభాగాల్లో అగ్ని ప్రమాదాల అవకాశాలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే ఎలక్ట్రికల్ ఫైర్ సంభవించినప్పుడు అనుసరించాల్సిన భద్రతా విధానాలను వివరించారు. అగ్ని ప్రమాదాల సమయంలో పొగ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున, తడిచేసిన గుడ్డతో ముక్కు, నోరు కప్పుకుని కిందికి వంగి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సురక్షితంగా తరలించే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ హైడ్రెంట్ల వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మాక్ డ్రిల్ నిర్వహించి ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాల వినియోగాన్ని ప్రాక్టికల్‌గా చూపించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరగడం వల్ల షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని అగ్నిమాపక అధికారులు హెచ్చరించారు. హాస్పిటల్‌లలో ఏసీలు, జనరేటర్లు, విద్యుత్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 టోల్ ఫ్రీ నంబర్ లేదా 08674-242299కు సంప్రదించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జె. అంజనేయులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, హాస్పిటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు



**ఒంగోలుబ్యూరో, మే 12 :** పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ భీమ నాయక్ గారి ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య మరియు సిబ్బంది కలసి సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమరాజు పల్లి గ్రామ సమీపంలో కోత ముక్క పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.65,500/- నగదు మరియు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ఏపీలో 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్

## -రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




(ప్రజా సీమ)మే12,(విజయవాడ):రాష్ట్రంలో కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇకపై 24 గంటల్లో పూర్తి చేసే విధంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనవసర జాప్యాలు జరుగుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది వాహనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇకపై డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం, ఫ్యాన్సీ నంబర్ కోరని వాహనాలకు సంబంధించిన దరఖాస్తులను రవాణాశాఖ అధికారులు 24 గంటల్లో పరిశీలించి ఆమోదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.నిర్దేశిత గడువులోగా అధికారులు స్పందించని పక్షంలో, 24 గంటల అనంతరం రిజిస్ట్రేషన్ స్వయంచాలకంగా ఆమోదం పొందినట్లుగా పరిగణించే విధానాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సెలవు దినాల్లో కూడా ఆన్లైన్ విధానంలో ఆమోదాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. రవాణాశాఖ రూపొందించిన కొత్త విధానానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తీసుకురానున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

# గుడివాడలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

## -స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





(ప్రజా సీమ)గుడివాడ, మే 12 : భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతిరూపమైన ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు గుడివాడ ప్రజలందరిపై ఉండాలనిగుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షిం చారు. గుడివాడ పట్టణం మరియు మండలంలో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో జరిగిన హనుమజ్జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో ఆలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులకు దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసిన అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలు అందించి శేష వస్త్రంతో ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన మండపంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము భక్తులకు వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "ప్రజలందరికీ శ్రీ హనుమజ్జయంతి శుభాకాంక్షలు చెప్పారు.రామకార్యం కోసం సముద్రాన్నే లంఘించిన హనుమంతుడు మనకు చూపిన మార్గం సేవా మార్గం, భక్తి మార్గమన్నారు.ఆ వాయునందనుడి ఆశీస్సులతో గుడివాడ పట్టణం సుభిక్షంగా, సుఖసంతోషాలతో విలసిల్లాలని స్వామివారికి ప్రార్థించినట్లు చెప్పారు. ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని అంతం చేసిన ఆ స్వామి దయతో ప్రజలందరి జీవితాల్లో విజయం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.అనంతరం పెద ఎరుకపాడులోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ,31 వార్డు రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానంలో, రూరల్ మండలం చిన్నఎరుకపాడు, గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము... భక్తులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాలను ప్రారంభించారు. వేడుకల్లో దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, వంశపారంపర్య ధర్మకర్త తుమ్మలపల్లి పరేష్, వేద పండితులు వై.వి భాస్కర్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ చైర్మన్ సాయన రాజేష్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పెద్దా వీరభద్రరావు,అల్లాడ శ్రీనివాస్ లింగం చిట్టిబాబు, చేకూరు జగన్మోహన్రావు, నిమ్మగడ్డ సత్యసాయి...లి25వ వార్డు పెద ఎరుకపాడు నాయకులులి దారపురెడ్డి మనీశ్వరరావు, దారపురెడ్డి శేషు, దేవేంద్రుడు, కటికల కళ్యాణ్, జనసేన రాజేష్..లి31 వార్డులోలి ఉత్సవ కమిటీ పెద్దలు బొంబాయి శ్రీను, తలసాని సౌరి బాబు, లిచిన్న ఎరుకపాడు గ్రామ నాయకులులి గ్రామ టిడిపి అధ్యక్షులు విజయేంద్ర బాబు, భక్త బృందం పెద్దలు సురగానీ సూరిబాబు, మురాల కనకదుర్గయ్య, పామర్తి వినోద్, రేణుకేశ్వరావు, మట్టా నాంచారయ్య, వెంకటేశ్వరరావు, హరికృష్ణ, మండల జనసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర ,వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి మీడియా అక్రిడిటేషన్లు మంజూరు

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజి





(ప్రజా సీమ) మచిలీపట్నం: మే 12 : జిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీడియా అక్రిడిటేషన్లు మంజూరు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జీవో నెం.84లో పేర్కొన్న నిబంధనల మేరకు నాలుగో సమావేశంలో మొత్తం 44 మంది పాత్రికేయులకు మీడియా అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా అర్హత కలిగిన జర్నలిస్టులు ఆన్లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న వాటిని పరిశీలించి తదుపరి సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తొలుత సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్య నిర్వాహకులు ఎం వెంకటేశ్వర ప్రసాద్ మీడియా అక్రిడిటేషన్ కు సంబంధించిన ప్రభుత్వ జీవో నెంబర్ 84 లోని నియమ నిబంధనలు, పాత్రికేయుల ఆన్లైన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## షుగర్ ఉన్న వారికి ఈ పువ్వు సంజీవని లాంటిది.. ఒక్కటి తింటే, చిటికెలో షుగర్ మటుమాయం!

ఇప్పుడు మెజారిటీ ప్రజలను ఇబ్బంది పెడుతున్న, చాలా మందికి నిద్రలేకుండా చేస్తున్న ఆరోగ్య సమస్య ఏదైనా ఉందంటే అది మధుమేహం. ఈ సమస్య కారణంగా చాలా మంది తమకు నచ్చినట్టుగా జీవించలేకపోతున్నారు. కోరుకున్న ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా చాలా ఎక్కువగా అల్లాడిపోతున్నారు. అలాగే ఎన్నో సమస్యలను అనుభవిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ సమస్య ఉన్న వ్యక్తులు మధుమేహాన్ని సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవన శైలి, వ్యాయామం, మంచి ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి బారి నుంచి మనం బయటపడొచ్చు. అయితే ఎవరైతే మధుమేహంతో బాధపడుతున్నారో వారికి అరటిపువ్వు దివ్య ఔషధంలా పని చేస్తుంది. ఈ పువ్వు తింటే మధుమేహం నుంచి తప్పించుకోవడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అసలు మధుమేహం ఉన్న వ్యక్తులకు ఈ అరటిపువ్వు ఏ విధంగా పని చేస్తుంది? దీనిని తినడం వలన ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మధుమేహం రోగులకు అరటిపువ్వు ఎలా పని చేస్తుందంటే.. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణ వివిధ పరిశోధనల ప్రకారం, అరటి పువ్వులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా 2011లో జరిగిన ఓ అధ్యయనంలో మధుమేహంతో బాధపడుతున్న ఎలుకలపై అరటి పువ్వుల ప్రభావాన్ని పరిశీలించారు. ఫలితంగా, ఈ ఎలుకల రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా తగ్గినట్టు కనుగొన్నారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది అరటిపువ్వులో ఉండే సూన్యత కలిగిన ఫైబర్, కొన్ని జవసక్రియాత్మక పదార్థాలు శరీరంలోని ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో షుగర్ పెరగకుండా ఉంటుందని పేర్కొంటున్నారు.

మానసిక ఒత్తిడి తగ్గింపు అరటి పువ్వుల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. మెగ్నీషియం సాధారణంగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలోనే అరటిపువ్వు తీసుకోవడం వలన అందులోని మెగ్నీషియం మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచుతుంది. తద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటుంది.

## ఘుమఘుమలాడే కాశ్మీరీ చికెన్ మసాలా..



చికెన్ వంటకాలంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. ఇవి అద్భుతమైన రుచితో ఉంటాయి. చిన్న పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇష్టపడి తినే ఈ వంటకాలు రకరకాల ప్రదేశాల్లో రకరకాలుగా వండుకుంటుంటారు. అందులో ఒకటే కాశ్మీరీ చికెన్ మసాలా. అబ్బా ఇది నెక్స్ట్ లెవెల్ రుచిగా ఉంటుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందులోని మసాలాలు ఈ కూరను మరింత రుచికరంగా.. అద్భుతంగా మారుస్తాయి. ఒక్క ముద్ద తింటే చాలు.. కడుపు ఫుల్లుగా ఉన్నా, ప్లేట్ కంచం మొత్తం నాకేస్తారు. కానీ దీనిని తినాలంటే రెస్టారెంట్‌కు వెళ్లలేని వారు ఇంట్లోనే చేసుకోవాలని అనుకుంటారు. కానీ వారికి ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఈ కాశ్మీరీ చికెన్ మసాలా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము. పూర్తిగా చదివి మీరు మీ ఇంట్లో ట్రై చేయండి.

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీకి కావాల్సిన పదార్థాలు: చికెన్ - 500 గ్రాములు జీడిపప్పు - 100 గ్రాములు ఎండుద్రాక్ష - 50 గ్రాములు పసుపు -‿ టీస్పూన్ జీలకర్ర పొడి -‿ టీస్పూన్ ధనియాల పొడి - 1 టీస్పూన్ గరం మసాలా -‿ టీస్పూన్ కాశ్మీరీ మిర్చి పొడి - 1 టీస్పూన్ అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ టొమాటో (తరిగినది) - 1 నీరు - 1 కప్పు (అవసరానుసారం) నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - గార్నిష్ కోసం

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీ విధానం: ఈ కాశ్మీరీ చికెన్ మసాలా తయారు చేసుకోవడానికి ముందు.. జీడిపప్పు, ఎండుద్రాక్షను కొద్దిసేపు నీళ్లలో నానబెట్టి, ఆ తరువాత మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ తీసుకొని.. అందులో పసుపు, జీలకర్ర పొడి, కాశ్మీరీ మిర్చిపొడి, ధనియాల పొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇందులో చికెన్ ముక్కలు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమం మొత్తాన్ని ఒక ముప్పై నిమిషాల పాటు మ్యారినేట్ చేసుకోవాలి. అంతే 30 మూత కప్పి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో నెయ్యి వేసుకోవాలి. నెయ్యి బాగా వేడెక్కిన తరువాత అందులో మ్యారినేట్ చేసుకున్న చికెన్ ముక్కలను వేసుకొని.. మీడియంగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ చికెన్ ముక్కలన్నిటినీ వేరే గిన్నెలో తీసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో తరిగిన టమాటో ముక్కలను వేసుకోవాలి. అవి మెత్తబడేవరకు వాటిని వేయించుకోవాలి. ఇప్పుడు ఆ టొమాటోలు అరకప్పు నీళ్లు పోసుకొని రెండు నుంచి మూడు నిమిషాల పాటు మరిగించుకోవాలి. ఈ మిశ్రమంలో ముందుగా తయారు చేసుకొని పెట్టుకున్న జీడిపప్పు, ఎండుద్రాక్షల పేస్ట్ వేసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో వేపుకొని పక్కన పెట్టుకున్న ముక్కలను వేసుకొని మళ్ళీ పది నుంచి పదిహేను నిమిషాల పాటు మూతపెట్టుకొని బాగా మరిగించుకోవాలి. తరువాత సిమ్‌లో ఉడికించుకుంటే చికెన్‌కు మసాలా బాగా పట్టి, చికెన్ మరింత రుచికరంగా మారుతుంది. ఇప్పుడు అందులో కారం, రుచికి సరిపడా ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసుకొని కలుపుకొని కొంచెం నీళ్లు పోసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు మూత తీసి, ఆ మసాలా మీద కొత్తిమీర చల్లుకుంటే ఎంతో రుచికరమైన కాశ్మీరీ చికెన్ మసాలా సిద్ధమైనట్లే. దీనిని రోటి, నాన్, జీరా రైస్‌తో తినొచ్చు. ఇది అద్భుతంగా ఉంటుంది.




## ఈ జ్యూస్ అమృతంతో సమానం..

### ప్రతిరోజూ తాగితే బాడీలో మిరాకిల్స్ జరగడం ఖాయం, అదేంటంటే?



ప్రస్తుతమున్న కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అయిపోతుంది. మనం తింటున్న తిండి, మన జీవన విధానం వంటి అంశాలన్నీ మనపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీని కారణంగా మనిషి చాలా తొందరగా అనారోగ్యానికి గురవుతున్నాడు. అలాగే మనిషి యొక్క ఆయుస్సు కూడా చాలా వరకు తగ్గిపోతుంది. బయట కెమికల్స్ కలిపిన కూల్ డ్రింక్స్ తాగడం, జ్యూస్‌లు తాగడం వంటి వాటి వలన చాలా వరకు ఆరోగ్యం పాడవుతుంది. అవి తాగడం వలన ఆరోగ్యానికి ప్రమాదమే అని తెలిసినా కొంతమంది ఏమీ చేయలేకపోతారు. అలాంటి వారు ఈ అంజీర్ జ్యూస్ తాగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఇది చాలా ప్రయోజనకరమైన జ్యూస్. ఇది ఆరోగ్యానికి చాలా అంటే చాలా మేలు చేస్తుంది. ఇందులో పుష్కలంగా పోషకాలు నిండి ఉంటాయి. అలాగే ప్రతిరోజూ దీనిని తీసుకునే అద్భుతమైన మిరాకిల్స్ జరుగుతాయి. అయితే ఈ స్టోరీలో ఆ జ్యూస్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

అంజీర్ జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు: పండిన అంజీర్ - 5 లేదా 6 చల్లటి పాలు - 1 కప్పు తేనె లేదా చక్కెర - 2-3 టేబుల్ స్పూన్లు ఐస్ ముక్కలు - కొద్దిగా యాలకుల పొడి - 1/4 టీస్పూన్ నానబెట్టిన బాదం లేదా జీడిపప్పు - 5-6.

తయారీ విధానం: అంజీర్ పండ్లను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయండి.

బ్లెండర్‌లో అంజీర్ ముక్కలు, పాలు, తేనె (లేదా చక్కెర), యాలకుల పొడి, బాదం లేదా జీడిపప్పు వేసి మెత్తగా బ్లెండ్ చేయండి. చల్లటి ఐస్ ముక్కలు వేసి మరోసారి బ్లెండ్ చేయవచ్చు. గ్లాసులోకి వడకట్టకుండా లేదా వడకట్టి కూడా పోసుకోవచ్చు. వెంటనే తాగితే రుచి మరియు పోషక విలువ ఎక్కువగా ఉంటుంది.

చిట్కాలు: తీపి ఎక్కువగా కావాలంటే ఖర్జూరం లేదా మధుర ద్రాక్షతో బ్లెండ్ చేయవచ్చు. పెరుగుతో కలిపి తాగితే ఇది ఒక శక్తివంతమైన ప్రొబయోటిక్ డ్రింక్‌గా మారుతుంది. వేసవిలో కొబ్బరి నీటితో బ్లెండ్ చేస్తే చక్కని శీతల పానీయం తయారవుతుంది. ఈ జ్యూస్‌ను ఉపాహారంగా లేదా బ్రేక్‌ఫాస్ట్ పానీయం లాగా ఉపయోగించవచ్చు. అంజీర్ జ్యూస్ తాగడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది అంజీర్‌లో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను చక్కబెట్టడంలో సహాయపడుతుంది. మలబద్ధకం ఉన్నవారికి ఇది బాగా ఉపశమనం ఇస్తుంది. హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది పొటాషియం మరియు యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేసే విధంగా పనిచేస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతుంది విటమిన్‌లు, ఖనిజాలు కలిసిన ఈ పానీయం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది తక్కువ కేలరీలతో ఎక్కువ ఫైబర్ ఉన్న అంజీర్ జ్యూస్, ఆకలిని నియంత్రించి బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది అంజీర్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి సూర్పుతనం అందించి యవ్వనాన్ని కాపాడుతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించగలదు సాధారణ మోతాదులో తీసుకుంటే, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎముకల బలానికి తోడ్పడుతుంది అంజీర్‌లో ఉన్న కాల్షియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు ఎముకల దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. నిద్ర సమస్యలకు ఉపశమనం అంజీర్‌లోని ట్రిప్టోఫాన్ అనే సహజ రసాయనం నిద్రను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది శ్లేష్మం తగ్గించడంలో, గొంతునొప్పిని శాంతింపజేయడంలో ఇది ఉపయోగకరంగా పనిచేస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల నివారణ అంజీర్ మూత్రవిసర్జనను ప్రోత్సహించే లక్షణాలతో, మూత్రపిండాల్లో రాళ్లను ఏర్పడకుండా నిరోధించవచ్చు.



## సొరకాయ అప్పాలు..ఒకటి రెండుతో ఆగరు,ఎలా చేసుకోవాలో చూడండి

సొరకాయ అప్పాలు తయారీకి కావలసిన పదార్థాలు -400 గ్రాముల లేత సొరకాయ తరుగు -ఉప్పు -కరివేపాకు -కొత్తిమీర -పచ్చిమిర్చి -బియ్యం పిండి -నువ్వులు -నానబెట్టిన పెసరపప్పు -నానబెట్టిన పచ్చి శెనగపప్పు -జీలకర్ర -ఉల్లిపాయ తరుగు -ఆయిల్.

సొరకాయ అప్పాలు తయారీ విధానం -ముందుగా లేత సొరకాయ ముక్కను శుభ్రంగా కడిగి తరుగుకొని పక్కనపెట్టుకోవాలి. -తర్వాత మిక్సీ గిన్నెలో 10 పచ్చిమిర్చి,అర స్పూన్ ఉప్పు వేసి నీళ్లు పోయకుండా కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసుకోవాలి. -ఇప్పుడు సొరకాయ తురుములో కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసి పచ్చిమిర్చి పేస్ట్, ఉల్లిపాయ తరుగు, 1 టేబుల్ స్పూన్ జీలకర్ర, 1 కప్పు సన్నగా తరిగిన కొత్తిమీర, అరకప్పు సన్నగా తరిగిన కరివేపాకు, పావుకప్పు నువ్వులు, గంటసేపు నానబెట్టిన పావు కప్పు పెసరపప్పు, గంట సేపు నానబెట్టిన పావు కప్పు పచ్చిశెనగపప్పు,రుచికి సరిపడా ఉప్పు వేసి మొత్తం కలిసేలా కలపాలి. -తర్వాత అందులో 3 కప్పుల బియ్యం పిండి వేసి(సొరకాయ తరుము ఎన్ని కప్పులు వస్తే బియ్యం పిండి అన్ని కప్పులు ఉండాలి)వేసి కలిపి తర్వాత కొంచెం కొంచెం నీళ్లు పోసుకుంటూ కలుపుకోవాలి. మరీ గట్టిగా లేదా మరీ పలుచగా కలపకూడదు. -తర్వాత ఆ పిండిని ముద్దల్లా చేసి పెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేసి అందులో పిండి ముద్దల్ని కొంచెం మందంగా గారెల షేపులో వత్తుకొని ఆయిల్ లో వేసి వేయించాలి. అంతే సొరకాయ అప్పాలు రెడీ. వీటిని చల్లారని తర్వాత తిన్నా కూడా అద్భుతమైన రుచితో ఉంటాయి.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక


# సినిమా న్యూస్



## పవన్, విజయ్ సక్సెస్.. సూర్య డైరెక్టర్ ఒపీనియన్ ఏంటి?



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పొలిటికల్ జర్నీలపై డైరెక్టర్ కమ్ యాక్టర్, ఆర్జే బాలాజీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్ లో తెరకెక్కిన కరుప్పు (తెలుగులో వీరభద్రుడు) ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మాట్లాడిన బాలాజీ.. పవన్, విజయ్ ల విజయాల వెనుక ఉన్న అసలు రీజన్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అని తెలిపారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన వీరభద్రుడు చిత్రం మే 14న విడుదలకు సిద్ధమవుతోంది. హైదరాబాద్ లో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో సినిమా విశేషాలతో పాటు రాజకీయ నాయకుల పొలిటికల్ సక్సెస్ లపై కూడా ఆర్జే బాలాజీ మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా విజయ్, పవన్ కళ్యాణ్ లను ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. "విజయ్ రాజకీయాల్లోకి వస్తున్నప్పుడు చాలామంది నమ్మలేదు. విమర్శించారు. నెగిటివ్ ప్రచారం చేశారు. కానీ ఆయన మాత్రం తన లక్ష్యాన్ని వదల్లేదు. తనపై తనకు ఉన్న నమ్మకంతో ముందుకు సాగారు. అదే నమ్మకం ప్రజల్లోకి వెళ్లి, ఇవాళ ఆయనను తమిళనాడు ముఖ్యమంత్రిగా నిలబెట్టింది" అని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఆంధ్రప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఎన్నో విమర్శలు వచ్చాయి. రాజకీయంగా నిలబడలేరని అనేవారు కూడా ఉన్నారు. కానీ ఆయన తన ఆలోచనల్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ప్రజలు ఆయనను నమ్మారు. అందుకే ఆయనకు విజయం దక్కింది" అని చెప్పారు. మనల్ని మనం నమ్ముకోవడం ఎంత ముఖ్యమో పవన్, విజయ్ ల రాజకీయ ప్రయాణాలు నిరూపించాయని బాలాజీ అభిప్రాయపడ్డారు. "మన మీద మనకు 100 శాతం నమ్మకం ఉంటే, అది ఒక శక్తిగా మారుతుంది. అదే ఇతరులకు కూడా చేరుతుంది. విజయ్, పవన్ ఇద్దరి ప్రయాణాల్లో అదే కనిపించింది" అని పేర్కొన్నారు. ఇక తన సినీ ప్రయాణాన్ని కూడా ఈ ఉదాహరణలతో కలిపి వివరించారు. "నేను వీరభద్రుడు సినిమా చేస్తున్నప్పుడు కూడా చాలామంది ప్రశ్నించారు. సూర్య లాంటి స్టార్ హీరో.. మణిరత్నం, సుధా కొంగర వంటి దర్శకులతో పనిచేసిన తర్వాత నాతో సినిమా చేయడమేంటని అడిగారు. కానీ సూర్య సర్ కు నా మీద నమ్మకం ఉంది. అలాగే నా విజన్‌పై నాకు క్లారిటీ ఉంది" అని తెలిపారు. ఎదురుదెబ్బలు వచ్చినప్పుడు వెనక్కి తగ్గకుండా, మనల్ని మనం నమ్ముకుంటూ ముందుకు వెళ్తే తప్పకుండా విజయం సాధించవచ్చని బాలాజీ చెప్పారు. ఆర్జేగా కెరీర్ ప్రారంభించి నటుడిగా, ఇప్పుడు దర్శకుడిగా ఎదిగిన తన ప్రయాణం కూడా అదే విషయాన్ని చెబుతోందన్నారు. అలా ఈవెంట్ లో బాలాజీ చేసిన వ్యాఖ్యల్లో రాజకీయాల కంటే ఎక్కువగా సెల్ఫ్ బిలీఫ్ గురించి సందేశం ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు, విజయ్ ను తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో మరింత వైరల్ అవుతున్నాయి. సినీ, రాజకీయ రంగాల్లో విమర్శలు సహజమే అయినా.. నమ్మకం, పట్టుదల ఉంటే టార్గెట్ ను చేరుకోవచ్చని బాలాజీ వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి.

## వెడ్డింగ్ గ్లామర్‌లో మెహ్రీన్.. ఖరీదైన లుక్ నెట్‌లో వైరల్



టాలీవుడ్ ప్రేక్షకులకు 'హనీ ఈజ్ బెస్ట్' అంటూ దగ్గరైన మెహ్రీన్ పిర్జాదా, ఇప్పుడు రియల్ లైఫ్ ప్రిన్సెస్ లా మెరిసిపోతోంది. ఇటీవల అర్ష్ ఔలఖ్‌ను పెళ్లాడిన ఈ ముద్దుగుమ్మ, తాజాగా తన వివాహ వేడుకకు సంబంధించిన మరికొన్ని అద్భుతమైన ఫోటోలను షేర్ చేసింది. అందులో ఆమె ధరించిన వెరైటీ వెడ్డింగ్ డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అసలు ఆ డ్రెస్ స్పెషాలిటీ ఏంటో, ఆ వేడుక విశేషాలేంటో మీ కోసం..మెహ్రీన్ తన వివాహ వేడుక తర్వాత జరిగిన గ్రాండ్ పార్టీ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ "నక్షత్రాల్లో రాసిపెట్టిన రాత్రి" అంటూ క్యాప్షన్ ఇచ్చింది. తన భర్త అర్ష్‌తో కలిసి దిగిన ఈ ఫోటోల్లో మెహ్రీన్ చందమామలా మెరిసిపోతోంది. హిమాచల్ ప్రదేశ్‌లోని అందమైన లొకేషన్లలో ఏప్రిల్ 26న వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగింది. మెహ్రీన్ ధరించిన ఈ డ్రెస్ ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. ఇది ఒక పాకిస్థానీ డిజైనర్ 'షెహ్లా చటూర్' రూపొందించిన కస్టమ్ మేడ్ కౌచర్. షాంపేన్ కలర్ లో ఉన్న ఈ లెహంగా మీద చాలా రిచ్ గా ఎంబ్రాయిడరీ చేశారు. పైన చిన్న జాకెట్ లాంటి కేప్, దానికి మ్యాచింగ్‌గా ఉన్న లెహంగా ఆమెకు ఒక రాకుమారి లుక్‌ని ఇచ్చింది. ఈ డ్రెస్ డిజైన్ కోసం ప్రత్యేకంగా హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేయించారట. నాని సినిమా 'కృష్ణగాడి వీరప్రేమ గాధ'తో ఎంట్రీ ఇచ్చిన మెహ్రీన్, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది. మహానుభావుడు, రాజా ది గ్రేట్, ఎఫ్ 2 సినిమాల్లో ఆమె నటనకు ఫిదా అవ్వని వారు ఉండరు. ముఖ్యంగా 'హనీ ఈజ్ బెస్ట్' అనే డైలాగ్ ఇప్పటికీ ఫేమస్. సినిమాల్లో గ్లామరస్‌గా కనిపించిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు పెళ్ళికూతురిగా మరింత కొత్త అందాన్ని సంతరించుకుంది. పెళ్లి తర్వాత మెహ్రీన్ షేర్ చేసిన పిక్స్ నిమిషాల్లోనే ఇంటర్నెట్‌ను చుట్టేశాయి. తన భర్తతో కలిసి ఉన్న రొమాంటిక్ అండ్ క్లాసిక్ ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. "సో బ్యూటిఫుల్ హనీ" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలలో మెహ్రీన్ ధరించిన నగలు, ఆ మేకప్ అంతా ఒక పర్ఫెక్ట్ రాయల్ వెడ్డింగ్‌ను గుర్తుచేస్తున్నాయి. మెహ్రీన్ పిర్జాదా కొత్త జీవితం నూతన వెలుగులతో నిండాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాల్లో తన నటనతో అలరించిన హనీ పాప, ఇప్పుడు గృహిణిగా కూడా తన స్టైల్ అండ్ గ్రేస్‌ను కొనసాగిస్తోంది. ఇక ఈ పెళ్లి ఫోటోలు చూస్తుంటే, మెహ్రీన్ తన జీవితంలోని అత్యంత అందమైన క్షణాలను ఎంజాయ్ చేస్తోందని అర్థమవుతోంది.

## బన్నీతో సీరత్ కపూర్.. హీరోయిన్ గట్టి క్లాస్ పీకిందిగా!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్యూటీ సీరత్ కపూర్ మధ్య ఉన్న ఫ్రెండ్ షిప్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. రీసెంట్ గా బన్నీ పుట్టినరోజు సందర్భంగా సీరత్ షేర్ చేసిన ప్రైవేట్ జెట్ ఫోటోలు, వాటిపై వచ్చిన కామెంట్లు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ఓ నెటిజన్ చేసిన అసభ్యకర కామెంట్ కు సీరత్ ఇచ్చిన ఘాటు సమాధానం నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవల అల్లు అర్జున్ తన 44వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఆ సందర్భంగా సీరత్ కపూర్ సోషల్ మీడియాలో బన్నీతో కలిసి ప్రైవేట్ జెట్ లో దిగిన కొన్ని అ న్‌సీన్ ఫోటోలను షేర్ చేస్తూ ప్రత్యేకంగా విషెస్ తెలిపింది. "హ్యాపీ బర్త్ డే బన్నీ.. మీరు మీ కళను, సంబంధాలను ఎంతో సహజంగా, హుందాగా బ్యాలెన్స్ చేస్తారు. తెరపై, తెర వెనుక మరిన్ని విజయాలు అందుకోవాలి" అంటూ ఆమె పోస్ట్ చేసింది. చివర్లో లవ్ సింబల్ కూడా యాడ్ చేసింది. అయితే సీరత్ కపూర్ పోస్ట్ పెట్టిన తర్వాత సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య రిలేషన్ ఉందంటూ కొందరు నెటిజన్లు ఊహాగానాలు మొదలుపెట్టారు. తాజాగా సీరత్ తన ఇన్ స్టాగ్రామ్ లో మరో ఫోటో షేర్ చేయగా, ఓ నెటిజన్ లిమిట్స్ క్రాస్ చేసి అల్లు అర్జున్ ప్రాపర్టీ అంటూ కామెంట్ చేశాడు. ఆ కామెంట్ పై ఇప్పుడు సీరత్ ఫుల్ ఫైర్ అయ్యి గట్టి క్లాస్ పీకారు. "చివర్లో హార్ట్ ఎమోజీ పెట్టినంత మాత్రాన మీరు చెప్పిన మాటలు గౌరవప్రదంగా మారిపోవు సార్. ఒక మహిళ ఎప్పటికీ ఎవరి ఆస్తి కాదు. ఆమెకు తనకంటూ వ్యక్తిత్వం, కలలు, స్వరం ఉంటాయి. గౌరవించడం నేర్చుకోండి. కానీ ఇలా ప్రాపర్టీ రైట్స్ ఉన్నట్లు మాట్లాడొద్దు" అంటూ ఆమె స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. అయితే సీరత్ ఇచ్చిన సమాధానానికి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. మహిళలను వస్తువుల్లా చూడటం సరైంది కాదని, వ్యక్తిగత గౌరవం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆమె చెప్పిన విధానం చాలా మందిని ఆకట్టుకుంది. పలువురు నెటిజన్లు కూడా సరైన సమాధానం ఇచ్చారని, ఇలాంటి కామెంట్లకు ఇదే కరెక్ట్ కౌంటర్ అంటూ ఆమెకు సపోర్ట్ చేస్తున్నారు. ఇక అల్లు అర్జున్ అభిమానులు కూడా ఈ వివాదంపై స్పందిస్తున్నారు. కేవలం ఫ్రెండ్లీ పోస్టును తప్పుగా అర్థం చేసుకుని అనవసరమైన రూమర్లు క్రియేట్ చేయడం సరికాదని కామెంట్లు చేస్తున్నారు.

## మహిళలు మొండిపట్టు.. భర్తలకు తలనొప్పిగా మారిన త్రిష అవుట్ ఫిట్..



దక్షిణాది వెండితెర రాణి త్రిష కృష్ణన్ ఏం చేసినా ఒక ట్రెండ్ సెట్టే. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకార వేడుకలో త్రిష మెరిసిన తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆమె కట్టుకున్న నీలి రంగు పట్టుచీర, ఆ డిజైనర్ బ్లౌజ్ కోసం ఇప్పుడు మహిళలంతా షాపింగ్ మాల్స్, బోటిక్స్‌కు క్యూ కడుతున్నారు. త్రిష అందం, ఆమె స్టైల్ వెనుక ఉన్న ఆ క్రేజ్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

ఆకట్టుకున్న 'అక్వా బ్లూ' పట్టుచీర: చెన్నైలో జరిగిన విజయ్ ప్రమాణస్వీకారం ఈవెంట్‌లో త్రిష ధరించిన టర్కోయిస్-బ్లూ కంచి పట్టుచీర అందరి కళ్లను తిప్పుకోనివ్వలేదు. బంగారు రంగు జరీ బోర్డర్, క్లాసిక్ డిజైన్‌తో ఉన్న ఆ చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపించింది. ఇక దీనికి తోడు క్రీమ్ కలర్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్ ఆమె లుక్‌ని మరింత గ్రాండ్‌గా మార్చేసింది. ఇప్పుడు సామాన్య మహిళల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ అలాంటి చీర కోసమే వెతుకుతున్నారు. బోటిక్స్‌లో త్రిష బ్లౌజ్ హంగామా: చీర ఎలాగోలా దొరుకుతుంది కానీ, ఆ బ్లౌజ్ డిజైన్ దొరకడమే కష్టమని లేడీస్ ఫీలవుతున్నారు. అందుకే త్రిష ఫోటోలను టైలర్లకు, బోటిక్ యజమానులకు చూపిస్తూ "నాకు సేమ్ ఇలాంటి వర్క్ కావాలి" అని ఆర్డర్లు ఇస్తున్నారు. ఇప్పుడు దీంతో సిటీలోని ఫేమస్ బోటిక్స్,టైలర్ షాప్స్ అన్నీ త్రిష స్టైల్ బ్లౌజ్ డిజైన్లతో కళకళలాడుతున్నాయి. ఇక 'నైరమ్ స్టూడియో' డిజైన్ చేసిన ఆ బ్లౌజ్ ఇప్పుడు ఒక హాట్ ట్రెండ్ అయిపోయింది. కేవలం బట్టలు మాత్రమే కాదు, త్రిష ధరించిన ఆభరణాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ జువెలర్స్ నుంచి వచ్చిన డైమండ్ చోకర్, అందులో మెరుస్తున్న కెంపు రాయి ఆమె ముఖానికి మరింత నిండుదనాన్ని ఇచ్చింది. తలలో మల్లెపూలు పెట్టుకుని పక్కా సౌత్ ఇండియన్ స్టైల్‌లో ఆమె సోషల్ మీడియాలో ఫోటో పోస్ట్ చేస్తూ "ప్రేమ ఎప్పుడూ గొప్పగానే వినిపిస్తుంది" అని క్యాప్షన్ ఇచ్చారు. ఇక ఆ ఫోటో ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. 1999లో మిస్ చెన్నైగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష, ఇప్పటికీ నెంబర్ వన్ హీరోయిన్‌గా కొనసాగుతుండటం విశేషం.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma